A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 38 గురువారం 04 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

## అసెంబ్లీలో ఆఫీసు గది కూడా కేటాయించలేదు

### - ఈటల రాజేందర్



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) భేటీకి తమను ఆహ్వానించలేదని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. గతంలో ఏదైనా పార్టీకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నా సరే బీఏసీ మీటింగ్‌కు పిలిచేవారని అన్నారు. ఈరోజు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. సమైక్య పాలకులకు ఉన్న సోయి తెలంగాణ పాలకులకు లేదని మండిపడ్డారు. అసెంబ్లీలో బీజేపీకి ముగ్గురు సభ్యులు ఉన్నారని, అయినా తమను బీఏసీ సమావేశానికి పిలవలేదని చెప్పారు. అసెంబ్లీలో చాలా గదులు ఖాళీగా ఉన్నా సరే.. తమకు ఆఫీసు గది కేటాయించలేదని తెలిపారు. ఇది కక్ష సాధింపేనని ఆరోపించారు. ఇదే అంశంపై స్పీకర్‌కు ఫోన్ చేసి అడిగినా సమాధానం లేదని వాపోయారు.

## మోడీ వ్యాఖ్యలకు

# కట్టుబడి ఉన్నా

### - మోడీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా


### - క్షమాపణలు చెప్పే ప్రసక్తి లేదన్న రాహుల్

న్యూఢిల్లీ,అగస్టు3

ప్రధాని మోదీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నానని.. ఈ విషయంలో క్షమాపణలు చెప్పే ప్రసక్తే లేదని కాంగ్రెస్ అగ్రనేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు క్షమాపణలు చెప్పడమంటే న్యాయ పక్రియను అపహాస్యం చేసినట్టే అవుతుందన్నారు. ఈ మేరకు సుప్రీం కోర్టులో బుధవారం ఓ అఫిడవిట్ దాఖలు చేశారు. 2019లో కర్ణాటక ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ.. 'దొంగలందరి ఇంటి పేరు మోదీ అని ఎందుకు ఉంటుంది' అని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ పరువు నష్టం దావా వేశారు. దీనిపై విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును రాహుల్ సుప్రీం కోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, ఈ కేసు 'అసాధారణమైన కేటగిరి' కిందకు రాదని, తనకు విధించిన రెండేళ్ల జైలు శిక్షపై స్టే విధించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. 'నేను ఎలాంటి నేరానికీ పాల్పడలేదు. శిక్షార్హమైన నేరం చేయలేదు. క్షమాపణలు చెప్పే తప్పు చేసి ఉంటే ఇప్పటికే చెప్పేవాడిని. ఏ తప్పూ చేయకున్నా క్షమాపణలు చెప్తే అదే పెద్ద శిక్ష అవుతుంది' అని రాహుల్ అఫిడవిట్ లో పేర్కొన్నారు. క్షమాపణ



చెప్పడానికి నిరాకరించినందుకు ఫిర్యాదుదారు పూర్ణేశ్ తనను 'అహంకారి' అని పేర్కొన్నట్లు రాహుల్ తెలిపారు. తాను ఏ నేరం చేయలేదని, అయినా ప్రజా ప్రాతినిధ్యం చట్టం కింద క్రిమినల్ నేరం మోపి బలవంతంగా క్షమాపణ చెప్పించాలనుకోవడం న్యాయవ్యవస్థను దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. సూరత్ కోర్టు తనకు విధించిన జైలు శిక్షను నిలుపుదల చేసి.. ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అఫిడవిట్‌లో కోరారు.



## మణిపూర్, హర్యానాలు మండుతుంటే ఏం చేస్తున్నారు?

### - డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిందేమిటీ

### - కేంద్రాన్ని దుయ్యబట్టిన ఉద్దవ్ ఠాక్రే

ముంబై,అగస్టు3 :

బీజేపీ పై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హర్యానా, మణిపూర్‌లో చోటు చేసుకున్న ఘర్షణలపై కేంద్రానికి సూటి ప్రశ్నలు సంధించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో మాత్రమే అభివృద్ధి సాధ్యమన్న బీజేపీ నేతలు హర్యానాలో అల్లర్లు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మూడు నెలలుగా జరుగుతున్న హింసను ఎందుకు ఆపలేకపోతున్నారని మండిపడ్డారు.'మణిపూర్, హర్యానాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే. కేంద్రంలోనూ ఆ పార్టీ కూటమే అధికారంలో ఉంది. రెండు రాష్ట్రాల్లో అల్లర్లు జరుగుతుంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏం చేస్తోంది..? మణిపూర్ పరిస్థితి గురించి నేను పదేపదే అడిగాను. మణిపూర్ లో ఉన్న గవర్నర్ ఓ మహిళ. అక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయలేకపోతోంది. డబుల్ ఇంజిన్ ఎక్కడుంది..? కనీసం హహిళలను రక్షించే ప్రయత్నం కూడా చేయని నేతలు హిందూత్వ గురించి మాట్లాడుతున్నారు. ఇలాంటి నేతల నుంచి ప్రజా సంక్షేమం ఏం ఆశిస్తాం. రామరాజ్యం అంటే ఇదేనా..?' అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు



## మొత్తానికి కాంగ్రెస్‌లో చేరిన జూపల్లి..

### -కండువా కప్పిన ఖర్గే

మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎట్టకేలకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఈ ఉదయం కాంగ్రెస్‌లో చేరారు. ఆయనతోపాటు కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, వనపర్తికి చెందిన మెగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి సహా పలువురు నేతలు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ ~~రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ ప్రధా~~న కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇన్‌చార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సంపత్ తదితరులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వాస్తవానికి జూపల్లి గత నెల 20నే కాంగ్రెస్‌లో చేరాల్సి ఉండగా అప్పటి నుంచి ఇది వాయిదా పడుతూ వస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రియాంక గాంధీ సమక్షంలో పార్టీలో చేరాలని జూపల్లి భావించారు. భారీ వర్షాల కారణంగా అది రద్దయింది. ఆ తర్వాత గత నెల 30న మరో ముహూర్తం ఖరారు చేసినా అది కూడా వాయిదా పడింది. చివరికి నిన్న చేరాలని భావించి ఢిల్లీ వెళ్లినా ఖర్గే అందుబాటులో లేకపోవడంతో కుదరలేదు. చివరికి ఈ ఉదయం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## అమరావతి ఇళ్లపై




# ప్రభుత్వానికి షాక్

### - ఇళ్ల నిర్మాణాలపై హైకోర్టు బ్రేక్ - రైతుల పిటిషన్‌పై ధార్మాసనం విచారణ

అమరావతి,ఆగస్ట్3 :

అమరావతిలో వివాదమైన ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది. అక్కడ ఎలాంటి ఇళ్ల నిర్మాణాలు చేపట్టరాదని కీలక తీర్పు వెల్లడించింది. అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై హైకోర్టు స్టే ఇచ్చింది. ఆ ప్రాంతంలో రాజధానిలో ఉన్న వారికి కాకుండా వేరే ప్రాంతాల వారికి స్థలాలు ఇచ్చారని రాజధాని ప్రాంత రైతులు కోర్టులో కేసులు వేశారు. ఘాజధాని ప్రాంత రైతు సంక్షేమ సంఘాలు, రాయపూడి దళిత బహుజన సంక్షేమ సంఘాలు వేసిన పిటిషన్ విచారించిన త్రిసభ్య ధర్మాసనం స్టే ఇచ్చింది. ఇప్పిటేక ప్రభుత్వం ఇక్కడ వివిధ వర్గాలకు ఇళ్లు కట్టించేందుకు 1402 ఎకరాలు కేటాయించింది. ఇందులో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన వారిని లబ్దిదారులుగా చేసింది. దీనిపైనే అమరావతి రైతులు పోరాటం చేస్తున్నారు. హైకోర్టు తీర్పు అమరావతికి రైతులకు అతిపెద్ద శభవార్తగా చెప్పుకోవాలి. అలాగే జగన్ ప్రభుత్వానికి భారీ షాక్ అనవచ్చు. ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు హైకోర్టు త్రిసభ్య




ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరిలతో కూడిన హైకోర్ట్ ఫుల్ బెంచ్ఇళ్ల నిర్మాణంపై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చింది. అమరావతిలోని ఆర్ 5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలంటూ దాఖలైన వ్యాజ్యాలకు సంబంధించి హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇరువైపుల వాదనలు ముగియడంతో అనుబంధ పిటిషన్లపై నిర్ణయాన్ని వెల్లడించేందుకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ డీవీఎ?సఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరితో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఇటీవల తీర్పును రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. రాజధాని అమరావతిలో ఆర్ 5 జోన్‌కి సంబంధించి సీఆర్డీఏ చట్టాన్ని సవరించి తెచ్చిన యాక్ట్ 13/2022, జీవో 45ని సవాల్ చేస్తూ రాయపూడి దళిత బహుజన సంక్షేమ జేఏసీ, ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు వ్యాజ్యాలు దాఖలు చేశాయి.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరపడానికి

# గిరిజనులు సహకరించాలి.

**-9వ తేదీన నిర్వహించే కార్యక్రమానికి గిరిజన సంఘాలు సహకరించాలి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాధ రావు ఏర్పాట్లపై గిరిజన సంఘాలతో సమీక్ష**

**- హాజరుకానున్న జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఈనెల 9వ తేదీన కలెక్టరేట్లో నిర్వహించబోయే కార్యక్రమానికి గిరిజన సంఘాలన్నీ సహకరించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాధ రావు పిలుపునిచ్చారు. గురువారం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జగన్నాధ రావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజనుల సంప్రదాయ, కట్టుబాట్లు వేషధారణలో నృత్యాలు ప్రదర్శించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మనజీర్ జిల్లాని సామూన్, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఎమ్మెల్సీలు జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు గిరిజన సంఘాలన్నిటిని సమీకరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడంలో సంక్షేమ శాఖ అధికారులకు పూర్తిగా సహకరిస్తామని పేర్కొన్నారు. గిరిజన సంఘాలు అన్ని కలిసి ఐక్యమత్యంతో పోరాటం చేస్తున్నామని తెలిపారు. గిరిజనుల హక్కులు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమీక్షలో గిరిజన సంక్షేమ సహాయ అధికారి హుస్సేనయ్య, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, దళిత గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుమావత్ స్వామి



నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాలనాయక్, ఎన్.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఏపీ ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామచంద్రుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఆల్ ఇండియా బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు విజయ నాయక్, జిపిఎస్ యువజన నాయకుడు విక్రమ్ నాయక్, మరియు హాస్టల్ వార్డెన్లు నాయకులు పాల్గొన్నారు.

## సిబిఐ దర్యాప్తు జరిపించి మా నిధులు మాకు ఇప్పించండి.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 3:
కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘాల ద్వారా పంపిన గ్రామపంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగలించడంపై సిబిఐ దర్యాప్తు జరిపించి మా నిధులు మాకు ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి. బి రాజేంద్రప్రసాద్ గారి ఆధ్వర్యంలో సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ముత్యాలరావుల నేతృత్వంలో కేంద్ర పంచాయతీరాజ్ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్ గారిని కలిసిన ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు.
ఈ సందర్భంగా కపిల్ మోరేశ్వర్ గారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల గ్రామపంచాయతీలకు ఆర్థిక సంఘాల ద్వారా నిధులు పంపిస్తుందని, వాటిని దారి మళ్ళించడం రాజ్యాంగ వ్యతిరేకమని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇంతమంది సర్పంచులు వచ్చి ఈ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు కనుక తప్పకుండా మీ సమస్యలపై ఒక కమిటీ వేసి ఉన్నత స్థాయి విచారణ జరిపించి మీకు న్యాయం చేస్తానని కపిల్ మోరేశ్వర్ గారు అన్నారు.

కపిల్ మోరేశ్వర్ గారిని కలిసిన వారిలో పార్లమెంట్ సభ్యులు కనకమెడల రవీంద్రనాథ్ గారు, కింజరపు రామ్మోహన్ నాయుడు గారు,



పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ మరియు టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, సిపిఐ, ఇతర పార్టీలకు చెందిన 100 మంది సర్పంచులు ఉన్నారు.

# సేవ్ ఇండియా పేరుతో ఆగస్టు 9న జరిగే కార్మిక సింహ గర్జన జయప్రదం చేయండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ రక్షణ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ మోడీ సేవ్ ఇండియా పేరుతో ఈ దేశం నుంచి నరేంద్ర మోడీని తరిమి కొట్టాలని కోరుతూ ఆగస్టు 9న విజయవాడ నగరంలో పెద్ద ఎత్తున కార్మిక మహాగర్జన నిర్వహిస్తున్నామని గర్జనలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఓబులేసు పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం లో ఏఐటీయుసీ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో కార్మికులకు ప్రజలకు అనేక ఇబ్బందులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా సాధించిన చట్టాలను నేడు కార్పొరేట్లకు తొత్తులుగా మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారదత్తం చేస్తూ ఈ దేశ ఆర్థిక సంపదను వారికి దోచి చ
పెడుతున్నారని వారు విమర్శించారు.
రాష్ట్రంలో పట్టుకొమ్మగా ఉన్న విశాఖ ఉక్కును




పరిరక్షించుకోవాలని వారు అన్నారు. స్కీం కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, దేశ వ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారి డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కేంద్ర సంస్థలలో 13 లక్షల ఖాళీ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలని, ఉపాది హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజుకు 600 చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. అసంఘటితరంగ కార్మికులైన హమాలి, ఆటో ట్రాన్స్ పోర్ట్, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని గత ఆరేళ్ల నుండి కేంద్ర బిజెపి ప్రభుత్వం ముందు కేంద్ర కార్మిక సంఘాలు పెట్టిన డిమాండ్లలో ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం పరిష్కరించలేదని, కాబట్టే ఆగస్టు 9వ తారీఖున క్విట్ ఇండియా స్ఫూర్తితో విజయవాడలో జరిగే మహా కార్మిక ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు ఆర్గనైజేషన్ కార్యదర్శి డి. బాలకృష్ణ, కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, భాస్కర్, డి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం

ప్రతినిధి:
బుధవారం తెలంగాణ రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా రైతుల తరపున వనపర్తి బి ఆర్ ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వనపర్తి బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగం 9 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతు రుణమాఫీని చేయడం చాలా సంతోషకరమైన విషయం అని జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గతంలో రైతులకు రుణమాఫీ చేసి న్యాయం చేశారని, ప్రస్తుతం మళ్ళీ దాదాపు 19 వేల కోట్ల రుణాలను రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు సంపన్నులు కావాలనే కేసీఆర్ లక్ష్యం నెరవేర్చడం కోసం రైతులకు నిరంతరం ఉచిత కరెంటు, సాగునీరు, రైతు రుణమాఫీ అమలు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని రైతు బంధు, రైతు బీమా పథకాలతో నిరంతరం రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ తిరుమల మహేష్ గారు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బి, ఆర్, ఎస్ పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బీ లక్ష్మయ్య , పార్టీ సమన్వయ కర్త రాములు యాదవ్ , జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ , నాగవరం సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి గారు, రాజనగరం సింగిల్ విండో డైరెక్టర్ సత్యం సాగర్ , వనపర్తి రైతు సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ మున్సిపల్ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, సమద్ కంచె రవి, నక్క రాములు, భాషా నాయక్, వంగూరు గోపాల్.

## ఐఎంఏ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
నంద్యాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్స్ డాక్టర్ మరియు మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడో తేదీ వరకు తల్లిపాలన ప్రాధాన్యత మరియు ప్రత్యేకతలను తెలుపుతూ అవగాహన కార్యక్రమాలను చేపట్టిన ఉమెన్స్ డాక్టర్స్. తల్లిపాల ప్రాముఖ్యత తెలుపుతూ పండ్లు, తల్లి పాలు ప్రాముఖ్యత తెలుపుతూ పాంప్లెట్లను తల్లులకు అందజేసిన డాక్టర్ మాధవి, డాక్టర్ వసుధారాణి ,డాక్టర్ నర్మదా ,డాక్టర్ సౌజన్య, డాక్టర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## వినుకొండలో జనసంద్రంగా మారిన యువగళం....

ఆంధ్ర ప్రగతి వినుకొండ ఆగస్టు 3:
లోకేష్ పాదయాత్ర సందర్భంగా వినుకొండ పట్టణంలో జనప్రభంజనం. పసుపుజెండాలు, యువగళం పతాకాల రెపరెపలతో హోరెత్తుతున్న వినుకొండ. యువనేతను చూసేందుకు భారీగా తరలివచ్చిన జనం, కిక్కిరిసిన రహదారులు. వినుకొండ నలుదిక్కులా కిలోమీటర్లమేర స్తంభించిన ట్రాఫిక్. లోకేష్ ను చూసేందుకు భవనాలు, బస్సులు, బ్రిడ్జిలపైకి ఎక్కిన జనం. యువనేతను కలిసేందుకు పోటీపడుతున్న మహిళలు, యువకులు. వేలసంఖ్యలో తరలివచ్చిన ప్రజలను అదుపు చేయలేక చేతులెత్తేసిన పోలీసులు. అడుగడుగునా లోకేష్ కు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులుపడుతున్న మహిళలు. జయహో లోకేష్ నినాదాలు, బాణా సంచా మోతలతో దద్దరిల్లుతున్న వినుకొండ పట్టణం.



## వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఆర్డీవో కార్యాలయల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో నూతన వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాధాకృష్ణ, సుబ్బరాయుడు, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా ప్రతిమ మహాసభలు ఆత్మకూరు పట్టణంలో జులై 31న జగద్గురు మఠం నందు జరిగాయి. ఈ మహాసభ సందర్భంగా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ భూమి ని పంచాలని, కోనేరు రంగారావు సిఫర్స్ కమిటీని అమలు చేయాలని, జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇచ్చి, సిమెంటు ఇసుక, ఇనుము, ఉచితంగా ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం పనిచేసే క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ జోక్యం కాకుండా సక్రమంగా అమలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించి, రోజువారి కూలిగా 600 రూపాయలు వేతనం ఇవ్వాలని. అదేవిధంగా ఈనెల 13వ తేదీన ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించాలని మహాసభ లో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని వారు తెలిపారు.




# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం ...

**-చనిపోయిన హోంగార్డ్ కుటుంబ సభ్యులకు చెక్కును అందించిన .జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
నంద్యాల జిల్లాలో నంద్యాల హోంగార్డ్ యూనిట్ నందు పని పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన రామచంద్ర రాయ్ గారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఉండుటకు గాను నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా వెల్ఫేర్ ఫండ్ నుండి 10,000/- రూపాయల చెక్కును జిల్లా పోలీసు కార్యాలయం నందు హోంగార్డ్ భార్య డి.రాజమ్మ గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ వారి పిల్లల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మృత్యువాత పడిన పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. మీకు ఏ సహాయం కావాలన్న ఫోన్ ద్వారా గాని లేదా స్వయంగా జిల్లా పోలీసు కార్యలయంలో సంప్రదించవచ్చు అని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ గారు, హోంగార్డ్ ఇంచార్జ్ తిరుపాల్ గారు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలకు స్టిక్కర్లు వేసుకున్న సీఎం జగన్

## - బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ

## - మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన స్టిక్కర్లు అంటించుకుని పంపిణీ చేస్తున్నారని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ ఆరోపించారు. నంద్యాలలో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా సమీక్ష సమావేశం స్థానిక సూరజ్ గ్రాండ్ లో బిజెపి జాతీయ మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు బుడ్డా శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాజీ మాట్లాడుతూ బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని ముస్లిం వర్గాలను కలుస్తున్నామని, వెనుకబడిన దూదేకుల,నూర్ భాషా తదితర సంఘాలను కలిసి వారి అభ్యున్నతికి పాటుపడేది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్కటే అని వివరిస్తున్నామన్నారు. కేంద్రం ఇస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నీరుగారుస్తుందని ఆరోపించారు. కేంద్రం అందిస్తున్న పథకాల పేర్లు కూడా తెలియని వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వారికి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రెండు సంవత్సరాల నుండి కేంద్రం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని, కరోనా సమయంలో 1600 కోట్లతో వ్యాక్సిన్ ఉచితంగా అందజేసిందని, ఇటువంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మోడీ చేశారని ఆయన వివరించారు. బంగ్లాదేశ్, ఆఫ్గనిస్తాన్ దేశాలకు మోడీ ఆర్థిక సహాయంఅందించారని పేర్కొన్నారు. ఎన్ఆర్సిని అమలు చేసి ఏ ఒక్క ముస్లిం మైనారిటీనైనా దేశం నుండి పంపించారా అని ఆయన ప్రశ్నించారు.




మైనార్టీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కరపత్రాల రూపంలో ప్రచురించి నేడు విడుదల చేయడం జరిగిందని, ఈ కరపత్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మోడీ చేస్తున్న పథకాలను వారికి వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ముస్లిం మైనారిటీలకు బిజెపి పార్టీ వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ ప్రజలకు వివరించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

# టిడిపిని వీడి వైసిపిలో చేరిక10 కుటుంబాలు.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 3:
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏపీ నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజెంద్రా రెడ్డి(నాని) ల సమక్షంలో గురువారం గుంప్రమాన్ దిన్నె గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్సీపీ పార్టీలో 10 కుటుంబాలు చేరాయి. పార్టీలో చేరిన వారికి వైసిపి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో నాయకులు దూదేకుల దస్తగిరి, దూదేకుల భాష, దూదేకుల డ్రైవర్ కాసిం, దూదేకుల సంటి, దూదేకుల కాశీం, దూదేకుల నాగమ్మలకు చెందిన 10 కుటుంబాల వారు ఉన్నారు.ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ తమకు టిడిపిలో ఉన్నా తగిన గుర్తింపు లేదన్నారు. వైసీపీ పార్టీ సిద్ధాంతాలు మెచ్చి పార్టీలోకి చేరడం జరిగిందన్నారు. పార్టీ కోసం శ్రమిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఏపీ నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ శాసన సభ్యులు గంగుల బ్రిజెంద్రా రెడ్డి(నాని) మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. అందరికీ అండగా ఉంటుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి పార్టీ గెలుపు కై కృషిం చేయాలని పిలుపునిచ్చారు.



# విశాఖపట్నంలో వారాహి విజయ యాత్ర విజయవంతం చేయాలి.

## -రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

ఆంధ్ర ప్రగతి విశాఖపట్నం ఆగస్టు 3:
జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి వారాహి విజయ యాత్ర తదుపరి విడత విశాఖపట్నం నగరం నుంచి మొదలవుతుంది. ఈ యాత్ర విజయవంతం చేయడానికి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నాయకులతో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శ్రీ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ “ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయ యాత్ర విజయవంతంగా సాగింది. అంతకు మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలి. నాయకులు, వీర మహిళలు, జన సైనికులు అంతా సమష్టిగా పని చేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి. యాత్రలో భాగంగా జనవాణి కార్యక్రమం విశాఖలో ఉంటుంది. అదే విధంగా క్షేత్ర స్థాయి పరిశీలనలు చేపట్టి, సంబంధిత ప్రజలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశమై సమస్యలను తెలుసుకుంటారు” అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కోన తాతారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ టి.శివశంకర్, శ్రీ బొలిశెట్టి సత్య, రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీ సుందరపు విజయకుమార్, శ్రీ పరుచూరి భాస్కర రావు, పార్టీ నేతలు శ్రీ గడసాల అప్పారావు, శ్రీమతి అంగ దుర్గా ప్రశాంతి, శ్రీ బోడపాటి శివదత్, శ్రీమతి పి.ఉషాకిరణ్, శ్రీ పంచకర్ల సందీప్, శ్రీ పి.వి.ఎస్.ఎన్.రాజు, శ్రీ వంపూరు గంగులయ్య, శ్రీ పంచకర్ల రమేశ్, డా.బొడ్డేపల్లి రఘు, శ్రీమతి వసంత లక్ష్మి, శ్రీ మూర్తి యాదవ్, శ్రీ దల్లి గోవింద రెడ్డి, శ్రీ కందుల నాగరాజు, శ్రీ తోట సత్యనారాయణ, శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కూరగాయల ధరలు మరియు విద్యుత్ చార్జీలు తగ్గించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
నంద్యాల కూరగాయలు విద్యుత్ చార్జీలు తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు చల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ కూరగాయలు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశానికి అంటుతుంటే ఏమి కొనాలన్నా వంద రూపాయల పైన లేని పక్షంలో ఏమి కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు కేజీ టమోటా తగ్గేదే లేదంటూ పచ్చిమిరపకాయలు కొనాలంటే నిరుపేదలు మధ్యతరగతి కుటుంబం కూరగాయలు కొనలేని పరిస్థితి ప్రజలు ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాక ఇంకో పక్క గ్యాస్ సిలిండర్ల విద్యుత్ చార్జీలు పెరిగాయని అన్నారు పేద ప్రజలపై ధరల భారం పడకుండా తక్షణమే నిత్యవసర ధరలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలపై పెనుబారాలు పడేలా ధరలు పెరుగుతున్న వాటిని అదుపు చేయడంలో నిర్లక్ష్యం నిర్వహిస్తుందని అన్నారు దళారుల వ్యవస్థ ప్రజలను రైతులను దోపిడీ చేస్తున్న తక్షణమే పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.



# జమ్మూలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో నంద్యాల జిల్లా జవాన్ మృతి

ఆంధ్ర ప్రగతి పాములపాడు ఆగస్టు 3:
జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎన్ కౌంటర్ లో నంద్యాల జిల్లా జవాన్ వీరమరణం పొందారు. జమ్మూకశ్మీర్ లో నిత్యం భద్రత దళాలకు , ఉగ్రవాదులకు మధ్య బీకర పోరు నడుస్తుంటుంది.ఈ క్రమంలో ఎంతోమంది వీర మరణం పొందుతుంటారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంద్యాల జిల్లాకు చెందిన యువ సైనికుడు వీరమరణం పొందాడు.

పాములపాడు మండలం మద్దూరు పంచాయతీలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన సిరిగిరి సురేంద్ర (24) 2019లో సైన్యంలో చేరారు. కశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సురేంద్ర మూడు రోజుల క్రితం ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయినట్టు కుటుంబ సభ్యులకు సైన్యాధికారుల నుంచి సమాచారం అందింది. ఆయన పార్థివదేహం నేడు స్వగ్రామం చేరే అవకాశం ఉంది. సెప్టెంబరులో వస్తానని మూడు రోజుల క్రితమే తల్లిదండ్రులు సుబ్బమ్మ, సుబ్బయ్యలకు చెప్పిన సురేంద్ర అంతలోనే మరణించాడనే వార్త ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది.

సుబ్బయ్య, సుబ్బమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. వీరిలో చిన్నకుమారుడు సిరిగిరి సురేంద్ర. నాగ్ పూర్ లో శిక్షణ పూర్తి చేసుకొని గార్డ్ రెజిమెంటల్ సెంటర్ లో శిక్షణ పూర్తి చేసుకొని బదునాకు వెళ్లాడు.. అక్కడ నుంచి కాశ్మీర్ లోని బారాముల జిల్లాలోని ఆర్మీ బెటాలియన్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ బార్డర్ లో విధులు నిర్వహిస్తున్న సురేంద్రపై జులై 31న మధ్యాహ్నం ట్రక్ పై వచ్చిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో వీరమరణం పొందాడు.



# అక్షర ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

## - వ్యక్తిగత పరిశుభ్రత విద్యార్థులందరూ పాటించాలి....

## - విద్యార్థులందరూ పోస్తికాహారం తినాలి...

## - 1-19 సం పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి...

## - పిల్లల ఆరోగ్యానికి జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలి..

## -పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్

అయిజ:– జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గురువారం అక్షర ఉన్నత పాఠశాలలు ఉన్న(1 %శీ% 19 సం) పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర లు వేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ...
పాదరక్షలు లేకుండా భహిరంగ మలవిసర్జనకు వెళ్ళినప్పుడు,శుభ్రం చేయని కూరగాయలు తిన్నప్పుడు,వ్యక్తిగతంగా చేతులు శుభ్రం చేయకుండా ఆహారం తిన్నప్పుడు నులిపురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ నులిపురుగులు కడుపులో ప్రెగులకు అంటుకొని రక్తంలోని హీమోగ్లోబిన్ పదార్థాన్ని తినడం వల్ల రక్తహీనత జబ్బు వస్తుందని ,పలితంగా వ్యక్తి నీరసించి అనేఖ వ్యాధులు దరి చేరతాయనీ తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, శానిటరీ లెట్రిన్స్ వాడాలని పోస్తికాహారం తినాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు వైద్య సిబ్బంది విద్యార్థులు మరియు పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు...

# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 7 ,8 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. సీఐటీయూ

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 3:
ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సిఐటియు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆగస్టు 7 8 తేదీలలో రెండు రోజులు నిరసన దీక్షలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి,బాల వెంకట్ ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేష్ భూపాల్ నాయకులు శివప్రసాద్ లతో కలిసి నంద్యాల డిఎస్పి మహేశ్వర్ రెడ్డికి అలాగే త్రీటౌన్ సీఐ నరసింహ సార్ని కలిసి పరిమిషన్ కోసం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని నామినేలుగా పనిచేస్తున్న వారందరికీ వీఆర్ఏలుగా నియమించాలని అర్హులకు వీఆర్ఏ అటెండర్ వాచ్ మెన్ ప్రమోషన్లు ఇవ్వాలని డిఏ రికవరీ నిలిపి డి ఏ తో కూడిన వేతనం అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని 7,8 తేదీలలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే దీక్షలకు జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వీఆర్ఏలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు



# రాష్ట్రస్థాయికి మాంటిస్సోరి విద్యార్థులు ఎంపిక

## - ఎంపికైన విద్యార్థులు ఉదయ్, భరత రాజ్

,అలంపూరు:–
అల్లంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. జూలై 31 జోగులాంబ గద్వాల జిల్లాలోని ఇండోర్ స్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో 100 మీటర్ల పరుగు పందెంలో పదవ తరగతి విద్యార్థి ఉదయ్ ప్రథమ స్థానంలో, భరత రాజ్ ద్వితీయ స్థానంలో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శివ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు వరంగల్ జిల్లా పరిధిలోని హనుమకొండలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆగస్టు 7న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగలక్ష్మి, పాఠశాల కరస్పాండెంట్ కే ఎన్ వి రవి ప్రకాస్ విద్యార్థులను వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# మాజీ ప్రతినిధి ఇంకా వైయస్ జపం చేస్తుండటం విడ్డూరంగా వుంది!!

## - వాకిటి శ్రీధర భా రా స జిల్లా పార్టీ అధికార ప్రతినిధి

వనపర్తి:–తెలంగాణపై వైయస్ సవతి ప్రేమకు నిదర్శనంగా ముందుకు సాగని ప్రాజెక్టులు పారని కాలువలుండగా మీరు హారతి పట్టిన పోతిరెడ్డిపాడులో మాత్రం నీళ్లు పారాయి. గోపాల్పేట పెద్దమందడి ఘనపూర్ మండలాలకు కెఎల్ఐ పథకం కింద గ్రావిటీ ద్వారా నీళ్లు పారించే అవకాశం ఉన్న చేపట్టకుండా ఉన్న మీ నిర్లక్ష్య వైఖరులకు నిదర్శనంగా పెద్దమందడి గణపురం మండలాలలో పెద్ద ఎత్తున ప్రజలు వలస బాట పట్టి గ్రామాలు బోసిపోయే స్థితిలో వున్న మాట చారిత్రాత్మిక సత్యం.ఇప్పుడు ఎన్నికల ముందర మీ నటన కౌశల్యంతో వాక్చాతుర్యంతో గతంలో చేసినట్లు చెబుతున్నా అభివృద్ధి పనులు ప్రజల అనుభవంలోకి రాకనే మీ పాలన వైఫల్యాలను భారీ మెజారిటీతో తిరస్కరిస్తూ తీర్పు ఇచ్చారు!! అయినా కూడా మీ తీరు మారకపోవడం దురదృష్టకరం.గతంలో వనపర్తిలో గాలివాటున జరిగిన అభివృద్ధి తప్ప మీకంటూ సాధించిన ప్రతిష్ఠాత్మకమైన లేదా నియోజకవర్గ ప్రజల జీవన విధానాలను ప్రభావితం చేసే మైలురాయి వంటి ఒక అభివృద్ధిని పేర్కొంటూ చూపెట్టండి??ఒక్క మాటలో చెప్పాలంటే మీరు సాధించిందల్లా వలసల వనపర్తినే!!మీ వాక్చాతుర్యంతో ఎన్ని కల్లిబొల్లి మాటలు చెప్పినా సాగునీరందక కష్టాలకు ఇక్కట్ల గురైన రైతాంగానికి మరియు ఇరుకైన రోడ్లతో అస్తవ్యస్త అంతర్గత రహదారులతో పాటు తాగునీటికి ఇబ్బందులు పడ్డ వనపర్తి ప్రజానీకానికి వాస్తవం ఏమిటో ఎరుకే!!ఎప్పటిలానే ఎలక్షన్ల ముందర వచ్చి గడపగడపకు చేసే ప్రచారం సందర్భంగా మీరు తిరుగుతున్న వీధులలో కనపడే నాణ్యమైన సిసి రోడ్లను అలాగే విస్తరణకు నోచుకున్న ప్రధాన రహదారులను నూతన అభివృద్ధికి చిహ్నంగా కనబడే పనులను చూస్తూ దీర్ఘకాలం మిమ్మల్ని నమ్మి ప్రాతినిధ్యం అప్పగించిన ప్రజలకు మీరు ఎందుకు ఇవ్వన్నీ చేయలేకపోయారని ఆత్మవిమర్శ చేసుకోండి.పశ్చాతాపనికి మించిన ప్రాయశ్చిత్తం లేదంటారు!!!

# జగనన్న సురక్ష సూపర్ సక్సెస్..

## - ప్రతి ఏటా రెండు పర్యాయాలుగా చేపట్టేలా సీఎం జగన్ ఆలోచన.

**-దేశానికే రోల్ మోడల్ గా ఏపీ ప్రభుత్వ క్రియాశీలత, సామర్థ్యం.**

**-వ్యక్తిగా సమస్యను చూసి ప్రజల గడపకు వ్యవస్థను చేర్చిన నేత సీఎం జగన్.**

**-జగనన్న సురక్షపై మీడియా సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 3:
ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 'జగనన్న సురక్ష' కార్యక్రమం అమలుతో సరికొత్త చరిత్ర సృష్టించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు, వైఎస్సార్ సీపీ జనరల్ సెక్రటరీ సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. ప్రజల గడప వద్దకే ప్రభుత్వ సుపరిపాలన తీసుకెళ్లాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమం సీఎం జగన్ మానస పుత్రికగా నిలిచిందన్నారు. నెల రోజులపాటు విజయవంతంగా కొనసాగిన జగనన్న సురక్ష కార్యక్రమం సక్సెక్ అయిన విధానం గురించి తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడి సమస్య, అవసరాలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు జగనన్న సురక్ష తీసుకొచ్చారని సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు.

అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధిపొందకుండా ఉండిపోరాదన్న లక్ష్యంతో..
అర్హులైన ప్రతి పౌరుడికి పథకాలను 100% సంక్షేమ పథకాలు ఇవ్వాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ తీసుకొచ్చారని ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వ ఉన్నత అధికారుల దగ్గరి నుంచి సచివాలయ ఉద్యోగుల వరకు అందరి సేవలను సమర్థవంతంగా వినియోగించుకున్నారన్నారు. జులై 1వ తేదీ నుంచి 31 వరకు.. అంటే 30 రోజులలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. సీఎం జగన్ 'చెప్పాడంటే - చేస్తాడంతే' అని నమ్మకాన్ని ఈ కార్యక్రమం ద్వారా రుజువైందన్నారు.

1.46 కోట్ల కుటుంబాల సర్వే.. 93.5 లక్షల ప్రభుత్వ సేవలు..
ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అతి తక్కువ కాల వ్యవధిలో అత్యధిక సేవలు అందించిన జగనన్న సురక్ష కార్యక్రమ గణాంకాలను సజ్జల వివరించారు. జూలై 1 నుంచి జూలై 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15,004 సచివాలయాల్లో జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారని, జగనన్న సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 1.46 కోట్ల (1,46,27,905) కుటుంబాలను వాలంటీర్లు సర్వే చేసి ప్రజలకు ఏ విధమైన సేవలను నమోదు చేసుకున్నారన్నారు. జగనన్న సురక్ష శిబిరాలకు వచ్చి 93.5 లక్షలకు పైగా (93,57,707) సేవలను ప్రజలు పొందారన్నారు. మొత్తం అభ్యర్థనల్లో దాదాపు ప్రభుత్వం 97 శాతం పరిష్కరించిందన్నారు. ఇక జులై 18న ఒక్క రోజే 7.54 లక్షల సర్టిఫికెట్లను అందించి రికార్డు సృష్టించిందన్నారు. ముఖ్యంగా ప్రజలు పొందిన సర్టిఫికెట్ల వివరాలు ఇలా.. ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కొత్తవి) 45.33 లక్షలు, ఆదాయ ధృవీకరణ పత్రాలు 41.50 లక్షలు, ఆధార్-మొబైల్ అప్‌డేషన్ 2.72 లక్షలు, రెవెన్యూ హక్కుల రికార్డు (%ూ=-1దీ%)/ ల్యాండ్ టైటిల్



2.70 లక్షలు, అడంగల్ సర్టిఫికెట్లు: 1.40 లక్షలు ఉన్నాయి.

ఏటా రెండు పర్యాయాలుగా సురక్ష కార్యక్రమం నిర్వహించే ఆలోచనలో సీఎం జగన్..
తొలిసారి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైనందున ఇకపై ఏడాదికి రెండు సార్లు ఇలాంటి కార్యక్రమాన్ని అమలు చేయాలనే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేసిన 1.69 లక్షల మంది వాలంటీర్లు, 1200 మండల అధికారులు, కలెక్టర్లు, సీనియర్ ఐఏఎస్ అధికారులు మరియు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమం టీడీపీ చేయలేదని.. కేవలం ప్రచారం చేసుకోవడానికి ఏవో కొన్ని కార్యక్రమాలను ఆ పార్టీ చేసిందని ఆరోపించారు.

చంద్రబాబుది కుట్రల రాజకీయం.. సీఎం జగన్ ది రాజకీయంలో ప్రజా సేవ..
ఇటీవల గోదావరి పరివాహక జిల్లాల్లో వర్షాలు కురవడం వల్ల, అదేవిధంగా ఎగువ రాష్ట్రల్లో వరదల వల్ల కొన్ని జిల్లాల్లోని ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని సజ్జల రామకృష్ణా రెడ్డి తెలిపారు. వరదలు, వర్షాలు వచ్చినప్పుడల్లా వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థలతో ముందు నుంచే సహాయ కార్యక్రమాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారన్నారు. కానీ సీఎం జగన్ ఆ పునరావాస ప్రాంతాల్లో పర్యటించలేదు అని చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని.. వాస్తవానికి విపత్తు నిర్వహణ సంస్థలు వీవీఐపీలు, వీఐపీలు వరదలు వచ్చిన సమయంలో వెంటనే రావద్దని చెబుతుంటారన్నారు. అక్కడ ఏవైనా ఇబ్బందులు వస్తాయని వారు రావద్దని అంటారని.. అవి తెలుసుకోకుండా చంద్రబాబు ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేస్తున్నారన్నారు. అమరావతిలో భూములు చాలా మంది చేతులు మారాయని సజ్జల అన్నారు. అమరావతి అభివృద్ధికి సీఎం జగన్ మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారు. అందుకే అమరావతిలో పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని భావించారన్నారు. పేదల పక్షపాతి సీఎం జగన్ అని.. పెట్టుబడిదారులకు లబ్ధి చేకూర్చాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. పులివెందుల పులి సునీత అని చంద్రబాబు అన్నప్పుడే దాని వెనుక ఉన్న అర్థం అర్థమైందన్నారు. సునీత వెనుక ఎవరు ఉన్నారో బహిరంగంగా ప్రకటిస్తే బాగుంటుందన్నారు. పులివెందులలోనే కాదు రాష్ట్రంలో చంద్రబాబు మాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.

---

# విద్యుత్ దుబారాను అరికట్టాలి

## - అక్రమ విద్యుత్ వాడకం దార్లను శిక్షించాలి

హైదరాబాద్,ఆగస్ట్3 ):
విద్యుత్ దుబారాను అరికట్టడంతో పాటు, విద్యుత్ బిల్లుల విషయంలో ప్రభుత్వాలు పునరాలోచన చేయాలి. ఉమ్మడి తెలుగు రాష్టాల్లో విద్యుత్ బిల్లులు మోయలేని భారంగా మారాయి. ప్రభుత్వాలు ఇతరత్రా వృధా ఖర్చులను ఇలా వసూలుచేసుకునే అలవాటును చేసుకున్నాయి. హైదరాబాద్ పాతబస్తీలో దొంగ కరెంట్ నిరోధానికి ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. విద్యుత్ పరిశీలనకు వెళ్లిన అధికారులపై దాడులు జరిగినా ఎలాంటి చర్యా తీసుకోలేదు. దీంతో తమను ఏమీ చేయలేరన్న దుర్మార్గపు ఆలోచనలో ఓ వర్గం ఉంది. ఇలాంటి వారిపట్ల కఠినంగా వ్యవహరించి అధికారులపై దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. దొంగతనంగా కరెంట్ వాడే వారిని కఠినంగా శిక్షించాలి. ఇకపోతేతెలంగాణలో వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా విషయంలో రాజీపడబోమని సిఎం కేసీఆర్ ప్రకటించారు. మీటర్లు బిగించబోమని అన్నారు. మీటర్లు బిగించడం ద్వారా ఆడిట్ కోసం అన్న విషయాన్నిప్రభుత్వాలు గుర్తించాలి. రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తూనే ఎంతమేరకు ఎవరికి ఇస్తున్నారో లెక్క చేయాల్సిందే. తెలంగాణలో 2018 జనవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరం సరఫరా చేస్తున్నారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసుకుని ముందుకు సాగుతున్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా కోసం డిస్కం అధికారులు పలు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా 24 గంటల కరెంట్ అమలు చేసి ఫలితాలను పరిశీలించారు. ఇకపోతే ఇందులో ప్రధానమైనది రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లను వినియోగం. వీటిని నిషేదించాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇప్పటికీ అమలు కావడం లేదు. గతంలో విద్యుత్ సరఫరాలో నిరంతరం కలుగుతున్న అంతరాయంతో విసిగిపోయిన అన్నదాతలు ఆటోమేటిక్ స్టార్టర్ల వైపు మొగ్గు చూపారు. కరెంట్ వచ్చిన ప్పుడు, పోయినప్పుడు ఆటోమేటిక్ స్టార్టర్లు ఆన్, ఆఫ్ అయ్యేవి. దీనితో మోటి, మోటికి కలిగే ఇబ్బందుల నుండి రైతులకు కొంత వెసులుబాటు కలిగింది. దీనిని దృష్టిలో పెట్టుకునే రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చింది. అందుకే రైతులు వినియోగిస్తున్న ఆటోమేటిక్ స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలిగిస్తే విద్యుత్ సరఫరాలో కలిగే అంతరాయాలను నియంత్రించవచ్చని డిస్కం అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా అమల్లోకి రావడంతో విద్యుత్ వినియోగం నెలకు సుమారు 40 శాతం అదనంగా పెరిగిందన్న అంచనాలు ఉన్నాయి. భారీగా పెరగుతున్న వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని పొదుపు అలవర్చుకుంటే ఆర్థికంగా వెసులుబాటు కూడా కలుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు టీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నా అకౌంటబులిటీ విషయంలో రాజీపడరాదు. కాబట్టి ఉచిత విద్యుత్ అనేది హక్కుగా కాకుండా రైతులను ఆదుకునే ప్రయత్నంగా మాత్రే ఉండాలి. విద్యుత్ ఖరీదైన విషయంగా గుర్తించాలి. గృహ వినియోగదారులను ముక్కుపిండి వేలకోట్లు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు దుబారాల విషయంలోనూ జాగ్రత్తగా ఉండాల్సిందే. గృహావసరాల విద్యుత్ బిల్లుల విషయంలో కూడా పునరాలోచన చేయాలి. మధ్యతరగతి ప్రజలకు భారంగా మారిన విద్యుత్ బిల్లులపై సమీక్షించాలి.

---

# గట్టు మండల కేంద్రంలో రుణమాఫీ చేయడం తో కేసీఆర్ చిత్రాపటానికి పాలాభిషేకం చేసిన గట్టు మండల రైతులు



గట్టు:-గద్వాల్ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గట్టు మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షులు పి రామకృష్ణ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం రైతును రాజు చేసే వ్యక్తి ఒకే ఒక వ్యక్తి కేసీఆర్అన్నిటిని సమన్యముతో ముందుకు తీసుకెళుతున్నా వ్యక్తి గౌరవ కేసీఆర్ గారు తెలంగాణ అంటే కేసీఆర్ కేసీఆర అంటే తెలంగాణ కెసిఆర్ పై విమర్శ చేసే కుక్కలకి ఇదొగో రుణమాఫీ చేసినవ్యక్తి గౌరవ కేసీఆర్ఈ కార్యక్రమం లో గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ రాము నాయుడు, జి బజారి, తెరాస వెంకటేష్, పెద్ద రాముడు, వీరారెడ్డి, గౌళ్ళ కృష్ణ, జి ప్రణేష్, గంగిమాన్ దొడ్డి వెంకటన్న, %తీం% గోవిందు,గడ్డం గోవిందు, పూగ్యాల వెంకటేష్,బోల్ రెడ్డి, గూడూరు వీరప్ప, కరెన్న, కారేప్ప,కుర్వ వెంకటన్న,మధు,నర్సింహులు, నవీన్ చారి, ఉలిగన్న,పూగ్యాల నర్సింహులు,బెల్లం తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

---

## సంపాదకీయం

# పటిష్ట వ్యవసాయ విధానాలు అవసరం !

గురువారం 3-8-2023

వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకుమద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కెట్లో దోపిడీని అరికట్టాలి. ఇవన్నీ సమయానుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం కోరుకోడు. కానీ ఇవన్నీ పక్న పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. గత నాలుగున్నరేళ్లుగా పట్టించుకోని రుణమాఫీని తెరపైకి తేవడం ద్వారా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల కసరత్తు చేస్తోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి...ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపుపై ఎపి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమర్థిం చాల్సిందే. సిఎం జగన్ ఇటీవల దీనిపై గట్టిగానే నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చువుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసుకోవాలి. ఇది కేంద్రం ఒత్తిడి వల్ల జరుగుతోందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తున్నా.. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది..ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా ముఖ్యమే. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందని జగన్ ప్రభుత్వమే చెబుతోంది. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. ఉచిత విద్యుత్ అసాధ్యమన్న టిడిపి ఇప్పుడు మీటర్ల బిగింపును వ్యతిరేకించడం కూడా సరికాదు. విద్యుత్ రాయితీలకు మంగళం పాడేలా చేస్తున్నారని విమర్శించడం సరికాదు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నా అది మంచిదే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన తీరు మంచి ఫలితాలు ఇస్తోంది. విద్యుత్ ఆదా అవుతోందని కూడా ప్రభుత్వం చెబుతోంది. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. ఈ విషయంలో సిఎం జగన్ ప్రభుత్వం ఒక స్థిర నిర్ణయం ముందుకెళ్తోంది. ఈ క్రమంలోనే వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే మేళ్లపై రైతులకు అవగాహన కల్పించాలని గతంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. రైతాంగ ఆందోళనలపై వారికి అవగాహన కలిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అమల్లోకి తీసుకొచ్చిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డిదే. ఆయన మరణించినా ఇప్పుడు తెలుగు రాష్ట్రాలు దానిని కొనసాగిస్తున్నాయి. ఉచిత విద్యుత్‌కే ఎసరు పెట్టే మీటర్ల బిగింపును సమర్థించు కోవడం సిగ్గుచేటని టిడిపి చేస్తున్న వాదనలో పసలేదు. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబించాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ సిఎం కెసిఆర్ ఇప్పటికే ఆదేశించారు. విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం, విద్యుత్ సంస్థల అనుసంధానం తదితర అంశాల విషయంలో దూరదృష్టితో సాగాలి. రుణమాఫీని ఇంతకాలం దాచిపెట్టి ఇప్పుడే ప్రకటించడం కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకునేనని వస్తున్న విమర్శలను కాదనలేం. రైతులకు ఏం కావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు.